www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 సోమవారం


# వెలుతురు

రంగారెడ్డి। 29, ఏప్రిల్ 2024 తెలుగు దిన పత్రిక

సంపుటి: 5 సంచిక: 340, పేజీలు: 12, వెల: రూ.5/-

## గ్రేటర్ @ 41.8 డిగ్రీలు

హైదరాబాద్, (వెలుతురు): గ్రేటర్‌లో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. పగటి ఉష్ణోగ్రతలతో పాటు రాత్రి ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతుండటంతో నగరం అగ్నిగుండాన్ని తలపిస్తోంది. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41.8డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 28.7డిగ్రీలు, గాలిలో తేమ 24శాతంగా నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. మండుతున్న ఎండల కారణంగా మధ్యాహ్నం సమయంలో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు. పనులను సైతం సాయంత్రానికి లేదా రాత్రికి వాయిదా వేసుకుంటున్నారు. దీంతో పగటిపూట నిర్మానుష్యంతో పాటు రోడ్లు సాయంత్రం అయ్యేసరికి రద్దీగా మారుతున్నాయి.



రానున్న రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశాలున్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.



# వచ్చేది హంగ్.. మనమే కింగ్

**ఈ మోకాను వదలొద్దు.. 14-15 సీట్లివ్వండి**

**కేంద్రంలో చక్రం తిప్పేది మనమే**

**పేగులు తెగేదాకా కొట్లాడేది మనమే**

**జైళ్లకు.. తోకమట్టకు నేను భయపడతానా?**

**భయపడి ఉంటే తెలంగాణ వచ్చేదా??**

**నా గుడ్లు పీకుతాడట.. చెడ్డీ లాక్కొంటాడట**

**ఇదేనా సీఎం మాట్లాడే భాష?**

**వరంగల్ రోడ్‌షోలో బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్**

**ఘన్‌పూర్‌కు మూణ్నెల్లలో ఉప ఎన్నికని వ్యాఖ్య**

**బీజేపీ చెప్పినట్లు అచ్చేదిన్ కాదు.. సచ్చేదిన్**

**గోదావరి నీళ్లను తరలించే కుట్ర.. మోదీపై ఫైర్**

వరంగల్, ఏప్రిల్ 28(వెలుతురు): "కేంద్రంలో వచ్చేది హంగ్..! ఏ పార్టీకి మెజారిటీ వచ్చే అవకాశం లేదు..! హంగ్ వస్తే.. మనమే కింగ్ అవుతాం. నరేంద్ర మోదీకి 200 సీట్లకు మించి రావు. ఈ మోకా(అవకాశం)లో తెలంగాణలో 14-15 ఎంపీ సీట్లిస్తే.. పేగులు తెగేదాకా కొట్లాడేది మనమే" అని బీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. కేంద్రంలో కీలకంగా మారితే.. తెలంగాణ హక్కుల కోసం కొట్లాడవచ్చని వ్యాఖ్యానించారు. ఆదివారం రాత్రి ఆయన హనుమకొండ చౌరస్తాలో జరిగిన బీఆర్ఎస్ రోడ్ షోలో మాట్లాడారు. గోదావరి నీళ్లను తమిళనాడు, కర్ణాటకకు తరలించేందుకు ప్రధాని మోదీ కుట్రలు చేస్తున్నారని, ఆ మేరకు నోటీసులు పంపితే.. రాష్ట్ర ప్రభుత్వం నోరుమూసుకుని కూర్చోవడంలో మతలబేంటని ప్రశ్నించారు. "ఇప్పటికే కృష్ణా నీళ్లను కేఎంబీఆర్‌కు అప్పగించారు. బీజేపీకి ఓటేస్తే మోసపోతాం. కాంగ్రెస్ వాగ్దానాలను నిలబెట్టుకోలేదు" అని విమర్శించారు. ప్రజల తరఫున కొట్లాడే పంచ్ ఎవరు? అని కేసీఆర్ ప్రశ్నించగా.. ప్రజలు ముక్తకంఠంతో "మీరే.." అని బదులిచ్చారు. దానికి కేసీఆర్ స్పందిస్తూ.. "మొన్న ఎలక్షన్లలో నన్ను పడగొట్టారు. ఇప్పుడు మళ్లీ 'పంచ్' అవ్వమంటారా? అయితే.. మీరు బలం ఇస్తేనే నేను కొట్లాడతా. వచ్చే ఎన్నికల్లో సుధీర్‌కుమార్‌ను గెలిపించాలి" అని కోరారు. బీజేపీ ప్రమాదకరమైన పార్టీ అని.. పదేళ్ల కింద నల్లధనాన్ని వెనక్కి తీసుకొచ్చి, జన్‌ధన్ ఖాతాల్లో ప్రతి ఒక్కరికీ రూ.15 లక్షల చొప్పున జమచేస్తానని హామీ ఇచ్చారని.. అది జరగలేదని విమర్శించారు. అమృత్‌కాల్.. అచ్చేదిన్ రాలేదని, సచ్చేదిన్ మాత్రం వచ్చిందని ఎద్దేవా చేశారు. కాజీపేటకు కోచ్‌ఫ్యాక్టరీ వస్తే.. దాన్ని ప్రధాని తన సొంత రాష్ట్రానికి తరలించారని మండిపడ్డారు. రూపాయి విలువ దారుణంగా పడిపోయిందని, 18లక్షల కేంద్ర ప్రభుత్వోద్యోగాలు ఖాళీగా ఉంటే.. భర్తీ చేయడం లేదని ఆరోపించారు.

**సీఎం రేవంత్‌పై ఆగ్రహం**

కేసీఆర్ సీఎం రేవంత్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. "అసెంబ్లీలో మన ఎమ్మెల్యేలు హామీలపై నిలదీస్తే.. కేసీఆర్.. నీ గుడ్లు పీకి గోలీలు ఆడుకుంటా అన్నాడు. పేగులు తీసి మెడలో వేసుకుంటా అన్నాడు. ఆఖరికి నా చెడ్డీ కూడా గుంజుకుంటా అన్నాడు. నేను పదేళ్లు సీఎంగా ఉన్నప్పుడు ఇలాంటి మాటలు మాట్లాడానా? నా నోట ఇలాంటి మాటలు ఎప్పుడైనా విన్నారా? ఇదేనా సీఎం మాట్లాడే భాష??" అని నిలదీశారు. తనను చర్లపల్లి జైలులో వేస్తానని సీఎం అంటున్నారని గుర్తుచేశారు. "గీ జైళ్లకు.. తోకమట్టకు నేను భయపడతానా? కేసీఆర్ జైళ్లకు భయపడితే తెలంగాణ వచ్చేదా? తెలంగాణ కోసం ఎన్ని దెబ్బలు తిన్నాం? ఎన్ని నిరాహార దీక్షలు చేశాం? ఎన్ని రాజీనామాలు చేశాం? ఎన్నిసారు పదవులను ఎడమకాలి చెప్పులా విసిరేశాం? మేంగిట్ల భయపడి ఉంటే.. తెలంగాణ వచ్చేదా?" అని ప్రశ్నించారు. రేవంత్‌కు తెలంగాణ చరిత్ర, భూగోళం తెలియదని.. ఇటీవల ఎక్కడో మాట్లాడుతూ కృషానదిని కూడా తానే కట్టినట్లు చెప్పారని, ఎక్కడైనా ఎవరైనా నదులను కడతారా? అని ప్రశ్నించారు. రేవంత్ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో భయంకరంగా ట్రోలింగ్ జరిగిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమం అయిపోలేదని, రాష్ట్ర పునర్నిర్మాణం కోసం మరో ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు.

**కాంగ్రెస్ హామీలపై నిలదీత**

"ఓ మహిళ ఏరికోరి మొగుడిని తెచ్చుకుంటే.. ఎగిరెగిరి తన్నిండంట..! అడ్డగోలుగా హామీలిచ్చిన కాంగ్రెసను నమ్మి ఓటేస్తే దేఏ జరుగుతోంది. నాలుగు నెలల్లో తెలంగాణకు ఏం జబ్బు చేసింది? కరెంటు ఎక్కడికి పోయింది? సాగునీళ్లు ఏమయ్యాయి? పంటలు ఎందుకు ఎండిపోతున్నాయి? తాగునీటికి ఎందుకు కరువొచ్చింది? పదేళ్లలో ఇవన్నీ ఉండేవా? కాంగ్రెస్ ఒక్కటంటే ఒక్క హామీని కూడా అమలు చేయలేదు" అని విమర్శించారు. రైతుబంధు వస్తుందా? మహిళలకు రూ.2,500 ఇస్తున్నారా? అని ప్రజలను ప్రశ్నించారు. తాము రూ.30 వేల కోట్లతో రూ. లక్ష వరకు రుణమాఫీ చేశామని, కాంగ్రెస్ రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామన్న హామీ ఏమైందని నిలదీశారు.

**మూణ్నెల్లలో ఉప ఎన్నిక**

కడియం శ్రీహరి చేసిన మోసానికి శాశ్వతంగా ఆయన రాజకీయ జీవితాన్ని సమాధి చేసుకున్నారని కేసీఆర్ విమర్శించారు. ఇంకో మూణ్నెల్లలో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక రాక తప్పదన్నారు. రాజయ్య ఎమ్మెల్యే కాక తప్పదని పేర్కొన్నారు.

**నేడు, రేపు ఉమ్మడి ఖమ్మంలో..**

కేసీఆర్ బస్సుయాత్ర సోమ, మంగళవారాల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరగనుంది.



# బీజేపీకి ఓట్లు వేస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారట

**తెలంగాణలో బీజేపీని బహిష్కరించాలి**

**దేవుడు గుడిలో ఉండాలి. భక్తి గుండెల్లో ఉండాలి**

**కేసీఆర్ కారు తూకానికి వెళ్లింది**

**బండి పోతే బండి ఇస్తామని బండి సంజయ్ చెప్పిండు**

**బండి రాలే గుండు రాలేదు**

**కానీ ఇప్పుడు అరగుండు వచ్చి ం మిమ్మల్ని ఓట్లు అడుగుతున్నారు**

**ఎల్బీనగర్ కార్నర్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, (వెలుతురు): ఆనాడు మీరు నన్ను ఆదరించడంవల్లే.. మీ ఆశీర్వాదంతో ఈనాడు ముఖ్యమంత్రిగా మీ ముందుకు వచ్చా. ఈ ప్రాంత సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. సునీత మహేందర్ రెడ్డి ని గెలిపిస్తే మీ సమస్యలను పరిష్కరించేందు కృషి చేస్తారు. ఆనాడు నన్ను ఆశీర్వదించినట్లే... ఎల్బీ నగర్ నుంచి సునీతమ్మకు 30వేల మెజారిటీ ఇవ్వండి. హయత్ నగర్ వరకు మెట్రోను విస్తరించే బాధ్యత నాది. వరద ముంపు సమస్యను పరిష్కరించే బాధ్యత నాది. ఈటెల రాజేందర్ ఏనాడైనా మీ సమస్యలను అడిగేందుకు ఇక్కడికి వచ్చారా? వరదలు వచ్చినప్పుడు బండి పోతే బండి ఇస్తామని బండి సంజయ్ చెప్పిండు. బండి రాలే గుండు రాలేదు.. కానీ ఇప్పుడు అరగుండు వచ్చి మిమ్మల్ని ఓట్లు అడుగుతున్నారు.

తెలంగాణను నిండా ముంచేందుకు మోదీ ప్రయత్నిస్తున్నారు..బయ్యారం ఉక్కు కర్మాగారం ఇవ్వలేదు, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వలేదు.. పదేళ్లు ప్రధానిగా ఉన్న మోదీ మనకు నిధులు ఇవ్వలేదు.. పరిశ్రమలు ఇవ్వలేదు... బీజేపీ కి ఓట్లు వేస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారట. ఎస్సీ,ఎస్టీ,ఓబీసీ రిజర్వేషన్లు ఎందుకు రద్దు చేస్తారో జవాబు చెప్పాకే మోదీ తెలంగాణకు రావాలి.

విభజన హామీలు ఎందుకు నెరవేర్చలేదో చెప్పాకే మోదీ తెలంగాణకు రావాలి. అందుకే తెలంగాణలో బీజేపీని బహిష్కరించాలి... ఈ ఎన్నికల్లో బీజేపీని పడగొట్టాలి. దేవుడి పేరు చెప్పుకుని కొందరు బిచ్చమెత్తినట్లు... రాముడి పేరుతో ఓట్లు దండుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తుంది. దేవుడు గుడిలో ఉండాలి. భక్తి గుండెల్లో ఉండాలి.

కేసీఆర్ కారు తూకానికి వెళ్లింది.. ఇక తిరిగి రాదు. ఉద్యోగం ఊడిందనే కేసీఆర్ బస్సు యాత్ర పేరుతో కొంగ జపం చేస్తున్నారు. ఈ కొంగకు ఓటేస్తే పరోక్షంగా బీజేపీకి ఓటు వేసినట్లే.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నాం. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పార్లమెంట్ ఎన్నికల్లో సునీతక్కను గెలిపించండి. మూసీని ప్రక్షాళన చేసే బాధ్యత నాది. 118 జీవో సమస్యను పరిష్కరించే బాధ్యత నాది. ఎల్బీనగర్ ను అభివృద్ధి చేసే బాధ్యత నాది.

# బీజేపీ 12 సీట్లు గెలవబోతుంది

**కాంగ్రెస్ నాయకులది నాలుకనా.. తాటిమట్టనా?**

**హస్తినాపురం డివిజన్ వాసులతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఈటల రాజేందర్, సామ రంగారెడ్డి.**

హైదరాబాద్, (వెలుతురు): 12 సీట్లు బీజేపీ గెలవబోతుంది. ఇది మోదీ ఎన్నిక. ప్రజల అంతరంగం అర్థం చేసుకునే జ్ఞానం కేసీఆర్, రేవంత్ ఇద్దరికీ లేదు. అక్షింతలు పంపితే ఓట్లు పడతాయా అని కేసీఆర్అం టున్నారు.. ఎట్లా పడతాయో మీరే చూడండి. ఎమ్మెల్యే ఎన్నికల్లో 37 శాతం ఉన్న ఓటు బ్యాంక్ ఇప్పుడు 17 శాతం కావడంతో ఎటు పోయింది మా ఓటు బ్యాంక్ అని అసహనంతో కేసీఆర్ మాట్లాడుతున్నారు.

కాంగ్రెస్ నాయకులది నాలుకనా.. తాటిమట్టనా.. నరం ఉందా లేదా.. ఒక స్థాయిలో ఉండి మాట్లాడితే ప్రజలు అసహ్యించుకుంటారు అనే సోయిలేదు. మానవబాంబులు అయి పేలేది టెర్రరిస్టులు.. ముఖ్యమంత్రులు కాదు. పేగులు మెడలో వేసుకొనేది గుండాలు.. సిఎంలు కాదు. రిజర్వేషన్లు బీజేపీ రద్దు చేస్తుంది అని చెప్తున్నారు.. ఒక పార్టీమీద ఆరోపణ చేసేటప్పుడు ఒక్క శాతం అన్నా నిజం ఉండాలి కదా.

కాంగ్రెస్ చరిత్రలో మంత్రుల కూర్పులో ఏనాడన్నా సామాజిక న్యాయం పాటించారా ? కుటుంబ కబ్జాలో..



వారి పదగట్టాల కింద నలిగి పోయింది. మీ క్యాబినెట్ లో ఎంతమంది బీసీలు ఉన్నారు చెప్పండి. మీరు మాట్లాడితే మళ్ళీ ప్రజలు నమ్ముతారని అనుకుంటున్నారా? డబ్బులు వసూలు చేసి.. పెయిడ్ ఆర్టికల్స్ రాయించి ప్రజలను నమ్మించి గెలిచారు.

మీకు కర్రుకాల్చి వాతపెట్టడం ఖాయం. అతుకుల బొంత సంసారం దేశం చూసింది. మళ్ళీ అది కావాలని కోరుకోవడం లేదు. మోదీకి ఒక విజన్ ఉంది. సుస్థిర, సుసంపన్న, శాంతియుత భారత దేశంకోసం బీజేపీకి ఓటు వేయాలని విజప్తి చేస్తున్న.

# రిజర్వేషన్లకు మేం వ్యతిరేకం కాదు

**మాపై సోషల్ మీడియా గూండాల దుష్ప్రచారమది**

**దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ ఆరెస్సెస్ రిజర్వేషన్లకు మద్దతిస్తోంది**

**అర్హులకు రిజర్వేషన్లు అందాలి.. అసమానతలు తొలగేవరకూ కొనసాగాలి: భాగవత్**

హైదరాబాద్, (వెలుతురు): దేశంలో రిజర్వేషన్లకు తాము ఎప్పుడూ వ్యతిరేకం కాదని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) చీఫ్ మోహన్ భాగవత్ స్పష్టం చేశారు. అర్హులైన వారికి రిజర్వేషన్లు అందాలని, అసమానతలు తొలగేవరకూ అవి కొనసాగాలని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఆరెస్సెస్ రిజర్వేషన్లకు మద్దతు ఇస్తూనే ఉందని తెలిపారు. కృత్రిమ మేధ (ఏఐ) ఉపయోగించి సోషల్ మీడియా గూండాలు దుష్ప్రచారం చేసి, విభేదాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజర్వేషన్లకు సంఘ్ వ్యతిరేకం అంటూ సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారంలో ఏ మాత్రం వాస్తవం లేదన్నారు. ఆదివారం ఆయన నాదర్‌గుల్‌లో 'విద్యా భారతి విజ్ఞాన కేంద్రాన్ని' చినజీయర్‌స్వామితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భాగవత్ మాట్లాడుతూ.. 1952లో ఒక చిన్న గదిలో 15 మంది విద్యార్థులతో ప్రారంభమైన శ్రీ సరస్వతి శిశు మందిర్ వేలాది పాఠశాలలుగా రూపాంతరం చెందిందని చెప్పారు. ఇప్పుడు ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభించి దేశభక్తి, విలువలతో కూడిన విద్యను అందిస్తోందని తెలిపారు. కడుపు నింపుకోవడానికి చదువు అవసరం లేదని, సంస్కారాన్ని నేర్పి మనిషిగా మార్చేందుకు చదువు అవసరమని అన్నారు. సంఘ్ సభ్యులు సమాజానికి ఎంతో సాయం చేసినా, కనీసం కృతజ్ఞతలు కూడా ఆశించరని చెప్పారు. మనమందరం కలిసి ఉన్నంత కాలం సుఖంగా ఉంటామన్నారు. భయం, స్వార్థంతో ఎక్కువ కాలం కలిసి ఉండలేమని తెలిపారు. మన దేశంలో వేర్వేరు ఆచారాలు, ఆహార అలవాట్లు, భాషలు, వస్త్రధారణ ఉన్నప్పటికీ మనమంతా ఒక్కటేనని చెప్పారు.



అందరిలో రాముడు ఉన్నాడని, సృష్టి మొత్తం నారాయణుడు వ్యాపించి ఉన్నాడని, అందుకే మనం అందరూ ఒకటేనని అన్నారు. విద్యతో జ్ఞానం వస్తుందని, జ్ఞానాన్ని సమాజ హితానికి వాడాలని సూచించారు. మాతృభాషలో భావ వ్యక్తీకరణ సులభంగా జరుగుతుందన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను మనమే కాపాడుకోవాలని తెలిపారు. ప్రపంచ పర్యటనకు వెళ్లడం మంచిదేనని, దాని కంటే ముందు అయోధ్య ఆలయాన్ని దర్శించకోవాలని సూచించారు. చదువు, సంస్కారం, విద్యావంతుడైన నాయకుడు ఉంటే దేశం పురోగతి సాధిస్తుదని, 75 ఏళ్ల తర్వాత అలాంటి వ్యక్తి ఆధ్వర్యంలో భారత్ ముందుకు వెళుతోందని త్రిదండి రామానుజ చినజీయర్ స్వామి అన్నారు. భారత్‌ను విశ్వగురువుగా నిలిపేందుకు ప్రధాని మోదీ ఎనలేని కృషి చేస్తున్నారని చెప్పారు. ఆయన పాలనలో దేశం గర్వపడే రోజులు వచ్చాయన్నారు. విలువలతో కూడిన విద్యను సరస్వతి శిశుమందిర్‌లో అందిస్తున్నారని కొనియాడారు. దాదాపు 500 ఏళ్ల తర్వాత రాముడు వచ్చాడని, త్వరలోనే రామ రాజ్యం కూడా వస్తుందని చెప్పారు. చదువు సంపాదన కోసమే అనే భావన నేటి విద్యార్థుల్లో ఉన్నదని, సమాజ హితం కోసం కూడా అని వారు తెలుసుకోవాలని పేర్కొన్నారు. విద్యాభారతి వంటి పాఠశాలలు ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు. ఆరెస్సెస్ నేతలు సునీల్ అంబేకర్, సుధీర్, భరత్, విద్యా భారతి విజ్ఞాన కేంద్రం అధ్యక్షుడు రమేశ్‌గుప్తా, 14 ఎకరాల స్థలదాత భీమిడి పెద్దనర్సింహారెడ్డి పాల్గొన్నారు.



# నవాబులు, సుల్తానుల అరాచకాలపై మాట్లాడరేం?

**రాహుల్‌పై మోదీ విమర్శలు**

బెళగావి, (వెలుతురు): భారతీయ రాజులు, మహారాజులను అవమానించే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి.. నవాబులు, నిజాంలు, సుల్తానులు, బాద్‌షాలు పాల్పడిన అరాచకాలపై మాట్లాడేందుకు మాత్రం నోరు రాదని ప్రధాని మోదీ విమర్శించారు. బుజ్జగింపు రాజకీయాల్లో భాగంగానే ఆయన ఈ విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కర్ణాటకలో ఆదివారం లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో మోదీ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో శాంతి భద్రతలు క్షీణించాయని విమర్శించారు. ఇటీవల ఓ కాలేజీలో జరిగిన విద్యార్థిని హత్య గురించి ఆయన ప్రస్తావించారు. 'వారసత్వ పన్ను' అంశంపై కాంగ్రెస్ లక్ష్యంగా ప్రధాని మోదీ తన ఆరోపణలను కొనసాగించారు.

# రిజర్వేషన్ల అంశంలో బీజేపీపై విషప్రచారం

**కాంగ్రెస్ పార్టీ రెచ్చగొడుతోంది**

**రేవంత్‌రెడ్డి చర్చకు వస్తావా?**

**సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి సవాల్**

హైదరాబాద్, (వెలుతురు): బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి, సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. గత పదేళ్లుగా అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏదో రకంగా అధికారంలోకి రావాలని చూస్తుందన్నారు. రిజర్వేషన్లు తొలగిస్తామని, రద్దు చేస్తామని తమపై దుష్ప్రచారం చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సైతం బీజేపీ, బీఆర్ఎస్



ఒకటే అని ప్రచారం చేశారు. బీజేపీ రిజర్వేషన్లు రద్దు చేస్తుందని కాంగ్రెస్ చేస్తున్న ప్రచారం ఈ దశాబ్దపు అతి పెద్ద అబద్ధమని వ్యాఖ్యానించారు. మతపరమైన రిజర్వేషన్లను అమలు చేస్తూ బీసీలకు గండి కొట్టింది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. అలాంటి కాంగ్రెస్ పార్టీకి బీసీల రిజర్వేషన్లపై బీజేపీని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ఒకటి రెండు సీట్లకే కాంగ్రెస్ పార్టీ పరిమితం కాబోతుంది...దానిని తట్టుకోలేక విష ప్రచారం చేస్తూ రెచ్చగొడుతున్నారని అన్నారు. ఏ ప్రాతిపదికన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారో చర్చకు రావాలని సవాల్ చేశారు.




# రాహుల్ గాంధీ హిందువుల ప్రతినిధి కాదా

## - కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**రాజేంద్రనగర్ (వెలుతురు):**
రాహుల్ గాంధీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి.. బీజేపీ శ్రేణులతో కలిసి భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీని టార్గెట్ చేశారు. యూపీలో బీజేపీ నేత, కేంద్రమంత్రి స్మృతీ ఇరానీకి బయటపడే రాహల్ గాంధీ వాయనాడ్ కు పారిపోయారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. ముస్లిం, మైనార్టీల ఓట్లు అధికంగా ఉన్నాయన్న కారణంగానే రాహుల్ గాంధీ అక్కడి నుంచి పోటీ చేస్తున్నారని ఆయన విమర్శించారు. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి కూడా తన వెంట నాలుగు లక్షల ముస్లిం ఓట్లు ఉన్నాయని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీలను ఓటు బ్యాంకుగానే చూసింది తప్ప వారి అభ్యున్నతికి ఎలాంటి కృషి చేయలేదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ పాలనలో నరేంద్రమోదీ సర్కారు మాత్రమే ముస్లిం, మైనార్టీల అభ్యున్నతికి పాటుపడిందని ఆయన గుర్తు చేశారు.



### రాష్ట్రంలోనూ బీజేపీదే హవా..

తెలంగాణ రాష్ట్రంలోనూ భారతీయ జనతా పార్టీ ఈ సార్వత్రిక ఎన్నికల్లో సత్తా చాటుతుందన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. 12 పార్లమెంట్ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు స్పష్టమైన ఆధిక్యతను సాధించబోతున్నారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరి హామీలతో అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిందని.. కానీ సార్వత్రిక ఎన్నికల్లో రేవంత్ రెడ్డి పప్పులు ఉడకవని ఆయన స్పష్టం చేశారు. ఇక రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అత్తాపూర్, బుద్వేల్, రాజేంద్రనగర్, శివరాంపల్లి, రాఘవేంద్రనగర్, ఆరాంఘర్, మైలార్ దేవ్ పల్లి ప్రాంతాల్లో నిర్వహించిన బీజేపీ ఎన్నికల ప్రచారంలో రాజేంద్రనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ మల్లారెడ్డి బొక్క బాల్ రెడ్డి పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి

# భారీ మెజారిటీతో గెలవడం ఖాయం

### కాంగ్రేస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోరని బాల్‌రాజ్

**రాజేంద్రనగర్(వెలుతురు):**
చేవెళ్ళ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించేందుకు ప్రజల నుండి వస్తున్న ఆదరణనే నిదర్శన మని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోరని బాల్ రాజ్ అన్నారు.ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో జోరు పెంచింది.

సర్కిల్ పరిధిలోని రాజేంద్రనగర్ లోని కాలనీలు బస్తీలలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేయడం జరిగిందని బాల్ రాజ్ తెలిపారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల కేసీఆర్ పాలనలో ప్రజలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజలకు మెరుగైన సామన్యాయ పాలన సాధ్యం అన్నారు.

ఈ ఎన్నికల్లో చేవెళ్ళ గడ్డ హస్తగతం అవడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ అద్యక్షుడు బొక్క ప్రభాకర్ రెడ్డి కమాజీ కౌన్సిలర్ దయానంద్ శ్యామ్ శ్రీకాంత్ భరత్ రెడ్డి సాయి, నారాయణ ముదిరాజ్, పెండ్యాల శ్రీధర్ కోరని నరేందర్ అమర్నాథ్ చింటు పత్తి రాజు, దానయ్య,కొరని కుమార్ కే.ఎ.సదానంద పంబాల రాజు కుమార్ బాలు రమేష్ అంశమ్మ,ఝాన్సీ ఉమామహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరులో కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీల నుండి బిజెపిలో చేరిక

### తొర్రూర్ మున్సిపల్ కౌన్సిలర్ కోలుపుల శంకర్, బిజెపి తోరూర్ అర్బన్ అధ్యక్షులు రవిబాబు

**తొర్రూర్, వెలుతురు:**
మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు తూర్పాటి సాయి ముఖేష్. తూర్పాటి సారయ్య మెండీస్.వారి అనుచరులు నేడు తొర్రూర్ మున్సిపల్ కౌన్సిలర్ కోలుపుల శంకర్, బిజెపి తోరూర్ అర్బన్ అధ్యక్షులు రవిబాబు అధ్యక్షతన వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది.

ఈ సందర్భంగా సాయి ముఖేష్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ వరంగల్ అభ్యర్థి రమేష్ అన్న అఖండమైన మెజార్టీతో గెలిపిస్తామని ఇంటింటికి వెళ్లి బిజెపి అభివృద్ధి పలాల గురించి వివరిస్తూ బిజెపి గెలిస్తేనే దేశం పటిష్టంగా ఉంటుంది.బీజేపీ దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తుంది చెబుతూ. నరేంద్ర మోడీని మూడోసారి భారత ప్రధాని చేయడంలో వరంగల్ నుంచి కూడా బీజేపీ ప్రాతి నిత్యం ఉండేలా ఆరురి రమేష్ అన్నగారికి ఎంపీగా గెలిపించడం కోసం కృషి చేస్తామని చెప్పారు బీజేపీలో చేరినవారిలో. అల్లం బబ్లు,.తూర్పాట్ అశోక్,చార్ల సతీష్ దేవ్,కల్యాణి సారయ్య, సిరిపాటి ముఖేష్, పస్తం చందు,తదితరులు ఆరూరి రమేష్ వారికి బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగినది అలిసేరి రవిబాబు బీజేపీ తొర్రుర్ అర్బన్ మున్సిపల్ అధ్యక్షులు తెలిపారు.





## నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఇబ్రహీంపట్నం, వెలుతురు:**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని చింతపల్లిలో నూతనంగా ప్రారంభించిన టిపిసిసి కార్యదర్శి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ నూతన ఆఫీస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి,తుర్కయంజాల్ మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ రెడ్డి, జెడ్పిటిసి భూపతిగళ్ళ మహిపాల్,బిసి ఫ్రంట్ చైర్మన్ గొరిగే మల్లేష్, వైస్ ఎంపిపి శ్రీనివాస్, సహకార సంఘం చైర్మన్ పాండు రంగారెడ్డి, మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు, సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంకాల దాస్,తుర్కయంజాల్ ఫ్లోర్ లీడర్ కోషిక ఐలయ్య, లక్ష్మీపతి గౌడ్,వంగేటి గోపాల్ రెడ్డి,కౌన్సిలర్స్ కాకుమాను సునిల్,బొక్క రవీందర్ రెడ్డి, పుల్లగురం విజయానంద్ రెడ్డి, బొక్క గౌతమ్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుడ్ల అర్జున్ నాయకులు లిక్కి వెంకట్ రెడ్డి, బల్లెపు సతీష్,హరికిషన్,రవి,వెంకట్, ఆర్కే,మధునూరి కుమార్,హరీష్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

### - సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావు

**హైదరాబాద్, (వెలుతురు):**
పార్లమెంటు సభ్యునిగా పోటీ చేస్తున్న తనకు సికింద్రాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి భారీ ఆధిక్యతను కల్పించి ఆశీర్వదించాలని, రెట్టించిన ఉత్సాహంతో తాను పని చేసే అవకాశం కల్పించాలని బీ.ఆర్.ఎస్. ఎం పీ అభ్యర్ధి తీగుల్ల పద్మారావు గౌడ్ సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని సితాఫలమండీ డివిజన్ లో ని వివిధ ప్రాంతాల్లో ఆదివారం రాత్రి పద్మారావు గౌడ్ ఎన్నికల ప్రచార యాత్రను నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ కుమారి సామల హేమ, బీ.ఆర్.ఎస్. పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ రాజు సాగర్, యువ నేత రామేశ్వర్ గౌడ్, తదితరులతో కలిసి వందల మంది కార్యకర్తలు వెంట రాగా పద్మారావు గౌడ్ నిర్వహించిన ఎన్నికల ప్రచార మంచి స్పందన లభించింది.

ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దిన తరహాలోనే పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని పద్మారావు గౌడ్ అన్నారు. చిలకలగుడా, కింది బస్తీ, లైఫ్ స్ప్రింగ్ హాస్పిటల్, శ్రీనివాస్ నగర్, మహమ్మద్ గూడా, షాబాజ్ గూడా, రెడ్ క్రాస్ హాస్పిటల్, వారసిగూడ, నామాలగుండు, తదితర ప్రాంతాల్లో పద్మారావు గౌడ్ ఎన్నికల ప్రచారం సాగింది. పద్మారావు గౌడ్ కు ప్రజలు హరతులతో స్వాగతం పలికారు.







## ప్రశాంతంగా బీసీ గురుకుల

# ఇంటర్, డిగ్రీ ప్రవేశ పరీక్ష

### 1774 మంది విద్యార్థుల హాజరు

**వెలుతురు మెదక్, తూప్రాన్, ఎప్రిల్, 28: (గ్గనిభైటి భాస్కర్ గౌడ్, వెలుతురు విలేఖరి)**
మహాత్మాగాంధీ జ్యోతి పూలే గురుకుల ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశానికి ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన 7 పరీక్ష కేంద్రాల్లో 1973 మంది విద్యార్థులకు గానూ 1774 మంది(89.9 శాతం) హాజరైనట్లు జిల్లా కన్వీనర్ రజినీ తెలిపారు.

# సిఎం రేవంత్ రెడ్డినీ మర్యాద పూర్వకంగా కలిసిన తూప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మన్

**తూప్రాన్ వెలుతురు ఏప్రిల్, 28:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శనివారం ఉదయం క్యాంప్ కార్యాలయంలో తూప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిసి మెదక్ పార్లమెంటు నియోజక వర్గంలోనీ పరిస్థితినీ వివరించారు. అనంతరం ఈ సందర్భంగా వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేసి విజయవంతంగా పాలన సాగిస్తున్నారని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మెదక్ పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ గెలువడం ఖాయమని అన్నారు. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం సమిష్టిగా అందరం కలిసి కట్టుగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, ఫుడ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ, కౌన్సిలర్ లు రామునిగారి శ్రీశైలం గౌడ్, పల్లేర్ల రవీందర్ గుప్త, నాయకులు అర్ చిన్న నాగరాజు గౌడ్, బోల్లు నాగులు ముదిరాజు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




## తుర్క కాశ కార్మిక సంక్షేమ సంఘం

# జిల్లా నూతన కమిటీ ఎన్నిక...

### జిల్లా అధ్యక్షుడిగా షేక్ జమాల్‌కు నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే బడేసాబ్

**వెలుతురు న్యూస్,నారాయణపురం:**
తుర్క కాశ కార్మిక సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కమిటీనీ తుర్క కాశ కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే బడేసాబ్ సమక్షంలోఎన్నుకోవడం జరిగింది. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ఎస్ కె చాంద్, జిల్లా అధ్యక్షులుగా షేక్ జమాల్,ఉపాధ్యక్షులుగా షేక్ సయ్యద్,ప్రధాన కార్యదర్శిగా ఎస్ డి జానీ ని నియమించడం జరిగింది. నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ



సభ్యులను రాష్ట్ర అధ్యక్షులు ఎస్ కే బడేసాబ్ పూల మాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తుర్క కాశ కార్మిక సంఘం ఎల్లపుడూ కార్మికుల సమస్యలపై పోరాడుతుందని.కార్మిక సోదరులకు ప్రభుత్వం నుంచి అందే ప్రతి సంక్షేమ పథకాలు పారదర్శకంగా ప్రతి ఒక్కరికి అమలు అయ్యే విధంగా మనం అంత కలిసి కట్టుగా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్మిక సోదరులు జిలానీ, షబ్బీర్,షరీఫ్,మౌలానా,కరీం, ఖాసిం,నజీర్,తదితరులు పాల్గొన్నారు

## భువనగిరి గడ్డపై

# కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

**వెలుతురు న్యూస్ రామన్నపేట:**
భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. కాంగ్రెస్ పార్టీ హామీలు నెరవేరుస్తదని ఇప్పటికి ఉచిత విద్యుత్ గ్యాస్ సబ్సిడీ ఆరోగ్యశ్రీ 10 లక్షలు ఆగస్టు



15న 2 లక్షల రూపాయలు రైతుల రుణమాఫీ ఒకేసారి మాఫీ. ఇల్లు లేని వారికి ఇల్లు, రేషన్ కార్డు ప్రతి ఇంటింటికి తిరిగి ప్రచారంలో చెప్పినారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం తో అభివృద్ధి చేస్తామని అన్నారు. పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరినారు. ఈ ప్రచారంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, మాజీ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శిరీష పృథ్వీరాజ్, ఎంపీటీసీ సభ్యులు మొహమ్మద్ రెహాన్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, జిల్ల వెంకటేశం, మహమ్మద్ నాసర్, సాల్వేర్ లింగం, మొహమ్మద్ అక్రం, నకిరేకల్ నియోజకవర్గ సేవాదళ్ ఇంచార్జ్ మోటి రమేష్, మీర్జా బషీర్ బేగ్, కేశవ్, దాస్, వెంకటేశం, అ ముదా లక్ష్మణ్, మొహమ్మద్ మహబూబ్, అలీ, కోట సుధాకర్, గురుకుశివ, మేడి శంకరయ్య, కొమ్ము శేఖర్, మోటే మహేష్, మొహమ్మద్ అజార్, మోటె క్రాంతి, మిర్జా అస్లాం బేగ్, గాదె సురేష్, మేడి ధృవ, మీర్జా ఖదీర్ బేగ్, మొహమ్మద్ అన్వర్, ఇనాయతుల్లా బేగ్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

**గన్నేరువరం, వెలుతురు:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-94లో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు 30 సంవత్సరాల తర్వాత ఆదివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో పూర్వ ఉపాధ్యాయులతో కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా వారు చదువుకున్న పాఠశాలను సందర్శించి తరగతి గదులను గుర్తుచేసుకొని పాఠశాలలో మొక్కలు నాటారు. గడిచిన 30 ఏళ్లలో కోల్పోయిన ఉపాధ్యాయులను, మిత్రులను స్మరించుకొని వారికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ రోజంతా ఆనందంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు రామచంద్రం, స్వామి రెడ్డి, మల్లారెడ్డి, అటెండర్ రామస్వామి, మల్లేశం లను విద్యార్థులంతా కలిసి జ్ఞాపికలతో ఘనంగా సన్మానించి వారి దీవెనలను పొందారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు న్యాత రమేష్, బండి తిరుపతి, జీల ఎల్లయ్య, వెంకట్ రెడ్డి, కూన కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వెలుతురు న్యూస్, రామన్నపేట:**
రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకున్న 2001 నుండి 2003 సైన్స్ గ్రూప్ విద్యార్థులు ఈరోజు స్థానిక జేపీ గార్డెన్ నందు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గతంలో జరిగినటువంటి మధురస్మృతులను



గుర్తు చేసుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేస్తూ సంతోషంగా ఉల్లాసంగా గడిపారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మోహన్ రెడ్డి, అధ్యాపకులు ఏడుకొండలు, రజనీష్, అధ్యాపకులు యాదయ్య అదేవిధంగా పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## బూర నర్సయ్య గౌడ్ గెలుపుకై బిజెపి కార్యకర్తలు ఇంటింటా ప్రచారం

**మాజీ ఎంపిటిసి పింగిల్ విండో డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వర చారి**

**వెలుతురు న్యూస్, రామన్నపేట:**
ముచ్చటగా మూడవసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రిని చేయాలని సంకల్పంతో ప్రజలు ఉన్నారని బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సింగిల్ విండో డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరాచారి అన్నారు. రామన్నపేట మండల కేంద్రంలోని 38,39వ బూతులలో నకిరేకంటి



సుదర్శన్,గురుకు సైదులు ఆధ్వర్యంలో మహాజన్ సంపర్క్ ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య, కట్కూరి బిక్షపతి, సిద్ధం లింగయ్య, సురవి హరిబాబు గౌడ్, కూనూరు సుధాకర్ గౌడ్, పొట్లపల్లి మురళీధర్ గౌడ్, కాలేరు హరికిషన్, మోటి చక్రపాణి, బోడ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ల నిర్లక్ష్యంతో విద్యార్థులకు తప్పని తిప్పలు

**గన్నేరువరం, వెలుతురు, ఏప్రిల్ 28:**
ఆర్టీసీ అధికారులు ప్రయాణికులు ఎక్కడ చెయ్యెత్తి ఆపమంటే అక్కడే బస్సు ఆపాలి ప్రయాణికులకు ఇబ్బందులు కలిగించద్దని ఉన్నత అధికారులు దిశా నిర్దేశం చేసినప్పటికీ డ్రైవర్లు చెయ్యెత్తి బస్సు ఆపమన్న చోట బస్సు ఆపకుండా డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంఘటన గన్నేరువరం మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. పదో తరగతి విద్యార్థులు ఎం జె పి ఎంట్రన్స్ పరీక్షకు జిల్లా కేంద్రానికి వెళ్లడానికి ఉదయం గన్నేరువరం ఇండియన్ బ్యాంకు దగ్గర



ఉదయం 8 గంటల బస్సుకోసం రోడ్డు పక్కన ముగ్గురు విద్యార్థులు ఓ మహిళా నిలబడి ఎదురుచూస్తున్నరు. బస్సు రావడంతో ఆపమని చెయ్యెత్తి డ్రైవరు కు సూచన చేసినప్పటికీ డ్రైవర్ బస్సులో మంది అంతగా లేనప్పటికీ బస్సు ఆపకుండా నిర్లక్ష్యంగా వెళ్లి పోయాడు. ఏడ్చుకుంటూ విద్యార్థులు బస్ వెంబడి కొద్ది దూరం పరిగెత్తారు. మరో వ్యక్తి బస్సును వెంబడించి కొంత దూరం వెళ్లి బస్సు ఆపి విద్యార్థులను బస్సులో ఎక్కించి జిల్లా కేంద్రానికి పంపించారు. అసలే మండల కేంద్రానికి బస్సు సౌకర్యం లేక మండల ప్రజలు సతమతం అవుతుంటే నడిచే ఒక బస్సు డ్రైవర్ ఈ విధంగా ప్రయాణికులను, విద్యార్థులను నిర్లక్ష్యం చేసి ఆపకుండా వెళ్లడం ఏంటని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికులపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### ఈవీఎంల పనితీరుపై ఏఆర్ఓలకు
# నోడల్ అధికారులకు అవగాహన ఉండాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**జహీరాబాద్, 28 ఏప్రిల్, వెలుతురు:**
ఈవీఎంల పనితీరుపై ఏఆర్వోలు, నోడల్ అధికారులు, తహసిల్దార్లు, సెక్టోరియల్ అధికారులకు మాస్టర్ ట్రైనర్లకు కనీస అవగాహన కలిగి ఉండాలని సంగారెడ్డి పి ఎస్ ఆర్ గార్డెన్ లో వీఆర్వోలు నోడల్ అధికారులు సెక్టోరియల్ అధికారులకు ఈవీఎంల కమిషన్ పై శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. ఆదివారం పోతిరెడ్డిపల్లి చౌరస్తా సమీపంలోని పీఎస్ఆర్ గార్డెన్లో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని, సంగారెడ్డి , కామారెడ్డి జిల్లాల ఏఆర్వోలు, తహసిల్దార్లు, నోడల్ అధికారులు, సెక్టోరియల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు లకు ఈవీఎంల కమిషనింగ్ పై ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ఈవీఎం, వివి ప్యాట్ ల తరచూ వచ్చే సమస్యలు వాటిని ఎలా పరిష్కరించాలి అన్న అంశాలపై నిపుణులు ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పనితీరుపై కనీస అవగాహన ఎన్నికల అధికారులు కలిగి ఉండాలన్నారు. ఈ శిక్షణలో పొందిన పరిజ్ఞానాన్ని ఎన్నికల సిబ్బందికి మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇవ్వాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గస్థాయిలో మాస్టర్ ట్రేట్కనర్లు మే నెల1,2,7 ,8 తేదీలలో రెండు విడుతలలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించ



నున్నట్లు ఆమె తెలిపారు. పోలింగ్ యంత్రాంగం ఈవీఎం, వివి ప్యాట్ ల సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు వీలుగా అధికారులకు ఈవీఎంల పనితీరుపై తరచూ వచ్చే సమస్యలపై శిక్షణ ఉపయోగ పడుతుందని ఆమె అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాలోని పది మంది ఏ ఆర్ఓలు ట్రైనింగ్ నోడల్ అధికారులు రెండు జిల్లాలను తహసీల్దారులు 205 మంది సెక్టోరియల్ అధికారులు, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాలకు చెందిన 55 మంది మాస్టర్ ట్రైనర్లు, ఏ ఎల్ ఎం టి లు పాల్గొన్నారు. ఈ శిక్షణా



కార్యక్రమంలో సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్సీ కార్పొరేషన్ ఇడి రామాచారి, ఆర్ డి ఓ లు రాజు, పాండు, వసంత కుమారి, అశోక చక్రవర్తి, నోడల్ అధికారులు, సెక్టోరియల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## ఝరాసంగం మండలంలో బీజేపీ ఇంటింటికి ఎంపీ ఎన్నికల ప్రచారం

**నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని కావాలి**

**నరేంద్ర మోడీ సేవలు దేశానికి ఎంతో మేలు చేస్తాయి**

**బిబి పాటిల్ ను భారీ మెజారిటీతో గెలుపించాలి**

**ప్రచారంలో పాల్గొన్న బీజేపీ మహిళా మోర్చ అసెంబ్లీ కన్వీనర్ జ్యోతి పండాల్**

**జహీరాబాద్, 28 ఏప్రిల్, వెలుతురు :**
లోక్ సభ ఎన్నికల్లో జహీరాబాద్ నుంచి బీజేపీ అభ్యర్థి బిబి పాటిల్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చ అసెంబ్లీ కన్వీనర్ జ్యోతి పండాల్ కోరారు. ఈ మేరకు ఝరాసంగం మండలంలో బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆదివారం ఎన్నికల ప్రచారం



నిర్వహించారు. ప్రచారంలో భాగంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని కావాలని ఆయన సేవలు దేశానికి ఎంతో మేలు చేస్తాయని బేటి బచావో బేటి పడావో, మహిళలకు ఉజ్వల గ్యాస్ యోజన, డ్వాక్రా మహిళలకు రుణాలు, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ మహిళల సాధి కారత కోసం ప్రథమ స్థానంలో మహిళలను ప్రోత్సహించ డానికి సుకన్య సమృద్ధి యోజన ఇలా చెప్పుకుంటూ పోతే మహిళలకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను గత బిజెపి ప్రభుత్వంలో చేశామని ఇక ముందు దీనికంటే ఎక్కువగా మహిళలకు ప్రాధాన్యత ఇస్తామని బీబీ పాటిల్ ని అధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ మహిళా మోర్చ అసెంబ్లీ కన్వీనర్ జ్యోతి పండాల్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ అనిత పాటిల్, మంజుల కౌలాస్, మహిళలు పలువురు బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకులకు మాత్రమే ఓటు వేయాలి

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 271వ జ్ఞానమాల**

**రాజకీయ పార్టీల ప్రలోభాలకు ఓటర్లు లొంగకూడదు**

**అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య**

**మేడిపల్లి వెలుతురు:**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమ ర్పించే కార్యక్రమం ప్రతి ఆదివారం ఘనంగా నిర్వహిస్తు న్నారు. ఈ ఆదివారంతో జ్ఞానమాల కార్యక్రమం 271 ఆది వారాలు విజయవంతంగా పూర్తి చేసుకుంది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన ఆశయాలను ఆకాంక్షలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం భారతీయులకు ఇచ్చిన గొప్ప వరం ఓటు హక్కు అని, ప్రజలు తమకు నచ్చిన వ్యక్తులను ఓటు హక్కు ద్వారా స్వేచ్ఛగా ఎన్నుకోవచ్చు కానీ



నేటి రాజకీయ పరిస్థితులు విభిన్నంగా మారుతున్నాయి, కుల, మతాల పేరుతో ఓటు రాజకీయాలు చేస్తూ, మద్యం,డబ్బులతో ప్రలోభాలు పెట్టి ప్రజల నుండి ఓట్లు దండుకొని, అధికారం పొందుతున్నారు ఆ తరువాత ప్రజా సమస్యలను,ప్రజలను విస్మరించి అక్రమ సంపాదన, ఆస్తులు పోగు చేయడంపై మాత్రమే దృష్టి పెడుతున్నారు.

కాబట్టి ప్రజలు తమ అమూల్యమైన ఓటును అమ్ము కోకుండా నిజాయితీగా ప్రజల కోసం పనిచేసే నాయకులకు ఓటు వేసినప్పుడే, బడుగు,బలహీన వర్గాల ప్రజలకు సరైన సదుపాయాలు అభివృద్ధి జరుగుతుంది కాబట్టి ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయ పార్టీల ప్రలోభాలకు లొంగకుండా ప్రజా సేవకులకు మాత్రమే ఓటు వేయాలని నత్తి మైసయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అబ్రహం లింకన్, అంజయ్య, కామగళ్ల బాబు,జడ శ్రీనివాస్,నత్తి విజయ్,ఎండి మోహినుద్దీన్,గరుగుల యాకయ్య, ఏ రాజేష్,సవరపు బయన్న తదితరులు పాల్గొన్నారు.

# నవాబ్‌పేటలో వలసల జోరు.. ఖాళీ అవుతున్న కారు

**జిల్లాలో మరుతున్న సమీకరణాలు**

**5 మంది సర్పంచులు ఇద్దరు సీనియర్ నాయకులు భారసకు రాజీనామా..!!**

**భారసలో సరియైన గుర్తింపులేక రాజీనామా చేశాం...!!**

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బీజేపీ చేవెళ్ల ఇంచార్జ్ కేఎస్ రత్నం...!!**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలో నిన్న మొన్నటి వరకు వెలుగు వెలిగిన బీఆర్ఎస్ పార్టీకి ఇప్పుడు గడ్డు పరిస్థితి ఎదురు కాబోతుంది. పార్లమెంటు ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న వేళ వికారాబాద్ జిల్లా నవాబ్ పేటలో భారసకు షాక్ ఇస్తూ పార్టీ సర్పంచులు ఒక్కొక్కరుగా పార్టీ మారడం గులాబీ చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యను ఆందోళనకు గురిచేస్తున్నట్లు తెలుస్తుంది. నిన్న మొదటి వరకు ఎమ్మెల్యే కాలే యాదయ్య బలగం, బలం అనుకున్న మండలం సర్పంచులు నాయకులు ఇప్పుడు పక్క చూపులు చూడడం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఇబ్బందికరంగా మారింది. తాజాగా మాజీ సర్పంచులు మూలమాడ సుభాన్ రెడ్డి,పూలపల్లి నరసింహారెడ్డి, నాగిరెడ్డిపల్లి సుధాకర్ రెడ్డి, గేట్ వనంపల్లి రత్నం, మాదారం అంజయ్య, ఇద్దరు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామచంద్రయ్య, చంద్రశేఖర్ రెడ్డిలు బిజెపి బాట పట్టడం గులాబీ చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సొంత మండలం కావడంతో ఆయనకు ఊహించని షాక్ ఇచ్చిందనే చెప్పవచ్చు. 5మంది సర్పంచులు..ఇద్దరు సీనియర్ నాయకులు బిఆర్ఎస్ పార్టీని వీడి బిజెపిలో చేరడం ప్రస్తుతం గులాబీ పార్టీలో చర్చనీయాంశమైంది. బిజెపి చేవెళ్ల ఇన్చార్జి కేఎస్ రత్నం



సమక్షంలో వారంతా బీజేపీ తీర్థం పుచ్చుకోవడం బిజెపి కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించడం జరిగి పోయింది. ఈ సందర్భంగా బీజేపీ చేవెళ్ల ఇంచార్జి కేఎస్ రత్నం మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీజేపీలో చేరారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ విజయం కోసం కృషి చేయాల్సిందిగా వారిని కోరారు. గత ప్రభుత్వాలు బడుగు బలహీన వర్గాలకు చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. ఎన్నికల్లో గెలిచిన తరువాత వారి స్వలాభం కోసం చూసుకున్నారే కానీ చేవెళ్ల పార్లమెంట్ అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. ఈసారి చేవెళ్లలో కమలం జెండా ఎగ రడం ఖాయమన్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డికి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీలో చేరిన వారు మాట్లా డుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభంజనం మాత్రమే కొన సాగుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీలో సరైన గుర్తింపు లేకనే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఇంచార్జ్ రామకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా దళిత మోర్చఅధ్యక్షులు గాలయ్య, మండల ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, అసెంబ్లీ నాయకులు,జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంకిరెడ్డి గూడెం గ్రామం బూత్ నెం.28లో గడప గడపకు బిజెపి

**చౌటుప్పల్ వెలుతురు ఏప్రిల్ 28:**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం అంకిరెడ్డి గూడెం బూత్ నెం.28 లో అధ్యక్షులు పాలెం వెంకటేష్ గారి ఆధ్వర్యంలో మహాజన్ సంపర్క్ ఇంటి ఇంటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించడం. జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ గారి నాయకత్వాన్ని బలపరిచి కమలం పువ్వు పై ఓటు వేసి, మన భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్తించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండలం ఉపాధ్యక్షులు పర్నే శ్రీను రెడ్డి, ఓబీసీ మోర్చా మండల ఉపాధ్యక్షులు ముద్దం లింగస్వామి గౌడ్, బూత్ ప్రధాన కార్యదర్శి ఓర్సు రాజు తదితరులు పాల్గొన్నారు.





## ఉపాది హామీ కూలీలకు సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్**



**కరీంనగర్, వెలుతురు, ఏప్రిల్ 27:** ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు సమ్మర్ అలవెన్స్ చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు వేసవిని దృష్టిలో ఉంచుకొని మార్చి, ఏప్రిల్, మే నెలలకు ప్రత్యేకంగా సమ్మర్ అలవెన్స్ చెల్లించాలని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా విపరీతమైన ఎండలు కొడుతున్న ఉపాధి హామీ పని ప్రదేశాలలో కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలం అయ్యారని అన్నారు. ఉపాధి పనుల్లో కూలీల సంఖ్య పెంచాలనే ఆలోచన తప్ప వారికి పని దగ్గర నీడ సౌకర్యం, మంచినీటి వసతి కల్పించడం లేదని, అలాగే పని ప్రదేశాలు దూరంగా ఉంటే రవాణా సౌకర్యం కల్పించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి ఉపాధి పనులు కల్పించడంతో పాటు కూలీలకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఉపాధి కూలీలకు మార్చి నెలలో 30 శాతం, ఏప్రిల్ నెలలో 35 శాతం మే నెలలో 40శాతం సమ్మర్ అలవెన్స్ వెంటనే చెల్లించాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు.

## జహీరాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు వరుస షాకులు...

**- కాంగ్రెస్‌లో భారీ చేరికలు**

**జహీరాబాద్, 28 ఏప్రిల్, వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం మొగుడంపల్లి మండలం మందగుబ్బడి తాండాకీ చెందిన 60 మంది బి.ఆర్.యస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఫిలిం డెవలప్ మెంట్ సంస్థ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సీనియర్ నాయకులు డాక్టర్





సిద్దం.ఉజ్వల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మొగుడంపల్లి యం.పి.పి ప్రియాంక గుండారెడ్డి, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ధనసిరి, మల్లీఖార్జున్ రెడ్డి, మాజీ సోసైటి చైర్మన్ కిషన్ పవార్, జహీరాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.గోపాల్, శ్రీనివాస్ రెడ్డి,టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ గోల్ల భాస్కర్, ఖుత్బోద్దీన్, ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి యన్.హర్షవర్ధన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఎన్ ఎస్ యూ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పి.నాగిరెడ్డి, జహీరాబాద్ వైస్ యం.పి.పి.వి.రాములు, మాజీ కౌన్సిలర్ అక్తర్ ఘూరీ, శుక్లవర్ధన్ రెడ్డి, అనంత నవీన్, తాహెర్ పటేల్ , అశ్విన్ పాటిల్, సంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి కె.జగదీశ్వర్ రెడ్డి, రవి చౌహన్, శ్రీనివాస్ నాయక్, బి.మల్లీఖార్జున్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**గెలుపు కోసం సైనికుల్లాగా పని చేద్దాం : తోటకూర వజ్రేష్ యాదవ్**

**మేడిపల్లి వెలుతురు:** పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 14వ డివిజన్ కార్పొరేటర్ పాశం శశిరేఖబుచ్చి యాదవ్ ఆధ్వర్యంలో సుమారు 500 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్





యాదవ్ పాల్గొన్నారు.జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పట్నం సునీతమహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు.డివిజన్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ పార్కులలో అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించడానికి సంబంధిత అధికారులను ఆదేశిస్తామని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు వంగేటి ప్రభాకర్ రెడ్డి,పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాసరెడ్డి,మహిళా అధ్యక్షురాలు శ్రీలతబద్రు నాయక్,పాశం రాజు యాదవ్,లక్ష్మణ్,జయరాం తదితరులు పాల్గొన్నారు.



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 28:**
ఆదివారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ డివిజన్లోని హైదేరాగూడ లో ఉన్న అపార్ట్మెంట్ నాకు తిరిగి వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో చెయ్ గుర్తుకు ఓటేసి దానం నాగేందర్ గారిని అత్యంత మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలి

**ఎన్నికల విధుల్లో అలసత్వం వద్దు.**

**జిల్లా సాధారణ పరిశీలకుడు సమీర్ మాధవ్ కుర్కోటి**

**మెదక్, ఎప్రిల్ 28,వెలుతురు:**
సాధారణ ఎన్నికలు 2024 ఎన్నికల నియమావళిలో బాగంగా అదివారం IDOC లోని సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి /జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లాఎస్పీ డా.బాలస్వామి, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు , పోలీస్ అధికారులు తో ఎన్నికల ఏర్పాట్లు పై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష లో కేంద్ర ఎన్నిక సంఘం నియమించిన జిల్లా సాధారణ పరిశీలకుడు సమీర్ మాధవ్ కుర్కోటి , వ్యయ పరిశీలకుడు సునీల్ కుమార్ రాజ్వాన్షి ,జిల్లా పోలీస్ పరిశీలకుడు DIG రామేశ్వర్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల నియమావళి అమలులో భాగంగా ఎన్నిక ల పక్రీయ, ఎన్నికల ఏర్పాట్లను ,జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ , జిల్లా ఎస్పీ, పరిశీలకులకు జిల్లా ఎన్నికల ఏర్పాట్లను వివరించారు. జిల్లా లో ఉన్న పోలింగ్ కేంద్రాల,మండలాల వారీగా, మున్సిపాలిటీ లా వారీగా ,గ్రామాల వారీగా , సమస్యాత్మకం గా ఉన్న పోలింగ్ కేంద్రాలు,జిల్లా జనాభా ప్రకారం , ఓటర్లు వివరాలు, పోటి చేసే రాజకీయ పార్టీలు, స్త్రీ),పురుష నిష్పత్తి, థర్డ్ జెండర్ జనాభా, వయస్సుల వారీగా ఉన్న ఓటర్ల వివరాలు, ఎపిక్ కార్డ్ వివరాలు, జిల్లా లో 100 శాతం ఎపిక్ కార్డ్ లు పూర్తి వివరాలు ,ఓటర్ స్లీప్ పంపిణీ, C -విజిల్,1950 పిర్యాదులు,పోలింగ్ కేంద్రాల్లో ఉన్న వసతులు, సెక్టర్ అధికారులు ,రూట్ అధికారుల వివరాలు, ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్, Evm, vvpatల స్టామర్ధ్యం, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ సెంటర్ లో ఏర్పాట్లు, అధికారుల వివరాలు, ప్రత్యేక టీమ్ లు, పోస్టల్ బ్యాలెట్ ,ఎంసీఎంసీలో వచ్చిన పిర్యాదులు, పరిష్కారాలు, ఎన్నికల వస్తు సామాగ్రి,వీల్ చైర్స్, PWD వారికి, రవాణా,స్వీప్ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలు, సీజ్ చేసిన నగదు, మద్యం ఇతర వస్తు సామాగ్రి వివరాలు, సువిదా ఆప్‌లో వచ్చిన అనుమతులు, ఇతర వివరాల వంటి కార్యక్రమాలను పరిశీలకులకు వివరించారు. జిల్లా ఎస్పీ




మాట్లాడుతూ పరిశీలకుల కు, జిల్లాలో ఏర్పాటు చేసిన చేక్ పోస్ట్ వివరాలు, సీజ్ చేసిన వివరాలు, కేస్ నమోదు వివరాలు, బైండోవర్ చేసిన వివరాలు వివరించారు. ఈ సందర్భముగా కేంద్ర ఎన్నిక సంఘం నియమించిన జిల్లా సాధారణ పరిశీలకుడు మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట) ప్రభుత్వ ఉద్యోగులు ECI పరిధిలో పనిచేయాలని , అన్ని శాఖల టీమ్‌లు సమన్వయంతో కలసి పనిచేయాలని, FST (ఫ్లయింగ్ సర్విలియాన్స్ టీమ్), SST, (స్టాటస్టిక్ సెర్విలియాన్స్ టీమ్) VST , ( వీడియో సర్విలీయన్స్ టీమ్) VVT (వీడియో వ్యూవింగ్ టీమ్), వివిధ టీమ్‌లా అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా గొప్పవి అని ఎన్నికలు ప్రశాంతంగా జరపాలని, ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్పు అందేలా ఖచ్చితమైన కార్యాచరణను అమలు చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ నిర్వహణ ఏర్పాటు పూర్తిచేయాలి అని తెలిపారు. ఓటరు స్లిప్పుల పంపిణీ పర్యవేక్షణ కోసం, ఓటరు స్లిప్పుల పంపిణీ అంశంలో ఫిర్యాదులు ఉంటే వాటి పరిష్కారానికి నోడల్ అధికారిని నియమించాలని తెలిపారు. అనంతరం జిల్లా వ్యయ పరిశీలకుడు మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి అనుమతితోనే ప్రచార సామాగ్రి రవాణా చేయాలని, అధికారులు ఏద్దైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని, పోటీ చేసే అభ్యర్థి ఖర్చు నమోదు చేయాలని, వీడియో కెమెరాలో రికార్డ్ చేయాలని, ప్రతి సంఘటనను వీడియో, కెమెరాలో రికార్డ్ చేయాలని, ఓటర్ కు ఎలాంటి సమస్య రాకుండా చూడాలని, అధికారులు ఓటర్ లతో ఎటువంటి వాదనలు చేయాకుడదని, వివిధ రకాల టీమ్‌లు అన్ని ప్రతి రోజు ప్రజా సమావేశాలను గమనించాలని, అన్నారు. అనంతరం జిల్లా పోలీస్ పరిశీలకుడు మాట్లాడుతూ పోలీస్ శాఖ ఎన్నికల విధులను సమర్ధవంతగా నిర్వహించాలని, ఎన్నికల్లో పోలీస్ పాత్ర చాలా గొప్పదని, ప్రజలకు పోలీస్ లు మంచి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ చేయాలని, సమాజానికి మంచి సందేశం ఇవ్వలను, పోలీస్ ఇతర శాఖల మధ్య సమన్వయం తో ఉండాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో భద్రత పెంచాలన్నారు.

ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఎస్పీ అనురాధ, సంగారెడ్డి ఎస్పీ రూపేష్, అదనపు కలెక్టరు వేంకటేశ్వర్లు, సిద్దిపేట అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, గరిమ అగర్వాల్ ఎన్నికల నోడల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్

**శంకర్పల్లి (వెలుతురు):**
చేవెళ్ళ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు ఖాయమని శంకర్పల్లి మున్సిపల్ మరి మండల నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త భారీ మెజార్టీతో ఆయనను గెలిపించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ పై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఆదివారం శంకర్పల్లి మున్సిపల్ లో ఇంటింటా ప్రచారంలో భాగంగా ఎంపీ రంజిత్ రెడ్డి కుమారుడు శంకర్పల్లి కాంగ్రెస్ మున్సిపల్ మరియు మండల నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అమలు చేయడంలో న్యాయం చేసే ఏకైక ప్రభుత్వమని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చామని ఇప్పుడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కేంద్రంలో అధికారంలోకి రావడానికి పనిచేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గ్రామంలో ప్రచారం నిర్వహిస్తుంటే ప్రజలు రంజిత్ రెడ్డిని గెలిపించాలని మద్దతు తెలుపుతున్నారని, ఈ ప్రభంజనం చూస్తుంటే పార్లమెంట్



ఎన్నికల్లో భారీ మెజార్టీతో రంజిత్ రెడ్డి మరోసారి ఎంపిక గెలవబోతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకం పేద ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీల బాగోగులు తెలుసుకున్న బిజెపి నాయకులు

**పాలమూరు, వెలుతురు:**
తెలంగాణ పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా పాలమూరు అభ్యర్థి డీకే అరుణమ్మ ఎన్నికల ప్రచారంలో ఇస్రంపల్లి గ్రామంలో ఇంటింటికి బిజెపి అనే కార్యక్రమం మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర బిజెపి క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ అన్నారు. ఉపాధి హామీ కూలీల యొక్క బాగోగులు తెలుసుకొని వారి యొక్క యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగింది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మీ యొక్క అమూల్యమైన ఓటు బిజెపికి ఓటు వేసి నరేంద్ర మోడీని బలపరిచే సుశీలమైన భారత్ కు ప్రతి ఒక్కరు మద్దతు తెలిపాల్సిన అవసరం మనపై ఉందని వారు పేర్కొన్నారు.

మూడవసారి మోడీ ప్రధానమంత్రి అవ్వాలని యావత్ దేశ మొత్తం ఎదురు చూస్తుందని బిజెపి అధికారంలోకి వస్తే ఎస్సీ,ఎస్టీ, బీసీ వాళ్లకు ఎంతో మేలు జరుగుతుందని ఎస్సీ వర్గీకరణ బిజెపి పార్టీతోనే సాధ్యమైతుందని వారు అన్నారు. కొన్ని రోజులపాటు కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ మీద రిజర్వేషన్ రద్దు చేస్తామని దృశ్యప్రచారం చేస్తుందని ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను తగ్గించి కాంగ్రెస్ పార్టీ ఆ



రిజర్వేషన్లను మత ప్రాతిపదికంగా ముస్లింలకు కట్టబెట్టాలని చూసిందని వారు అన్నారు. మత ప్రతిపతికంగా ఏ విధంగా ముస్లింలకు రిజర్వేషన్ ఇస్తారని అలా చేస్తే బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి అవమానమని వారు విమర్శించారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, అనిల్ యాదవ్, రాజేశ్వర్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, ఈశ్వర్, యాదయ్య,బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.





## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**మర్రిగూడ వెలుతురు ఏప్రిల్ 28:**
ఆదివారం రోజున మర్రిగూడ మండల భారత రాష్ట్ర సమితి పార్టీ మండల ఉపాధ్యక్షులు గంట కృష్ణ అదే విధంగా వివిధ గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సుమారు 70 మంది మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మునుగోడు క్యాంపు కార్యాలయం వద్ద ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా గంట కృష్ణ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జిల్లాలో చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.

మున్ముందు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తామని ఈ సందర్భంగా వారు మాట్లాడారు గత ప్రభుత్వం వైఫల్యాలను గుర్తు చేస్తూ మర్రిగూడ మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన రోడ్లు గాని ఇతర అభివృద్ధి కార్యక్రమాలు గాని నోస్కోకపోవడం శోచనీయమన్నారు మునుగోడు బై ఎలక్షన్‌లో టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చనందున రాజగోపాల్ రెడ్డి బై ఎలక్షన్ తీసుకురావడం జరిగింది. ఇంత జరిగినా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు గత ప్రభుత్వం చేయకపోవడం వలన గ్రామాలకు రోడ్డు రవాణా సౌకర్యం లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అభివృద్ధి అంటేనే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని ప్రగాఢ విశ్వాసంతో ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలియజేశారు వారి వెంట గంటా శ్రీను గంటా శంకర్ గంట పెద్దలు గంట రవి ఆరేటి అంజి నెల్లకంటి శంకర్ కక్కునూరు ఆంజనేయులు ఉబ్బు సిద్దు కొలువురు ధనుంజయ బుర్ర సత్తయ్య బుర్ర చిన్న బుర్ర స్వామి తదితరులు పాల్గొని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు.

ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాసు మాజీ జెడ్పీ సిటీ సభ్యులు మేతరి యాదయ్య మునుగోడు నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచుకట్ల సంపత్ ఇతర గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com